సాక్షి గుంటూరు

ఆదివారం । 3 । మార్చి । 2024



బాలోత్సవం బ్రోచర్ ఆవిష్కరణ


తాడేపల్లిరూరల్: దుగ్గిరాలలో మార్చి 6న నిర్వహించనున్న బాలోత్సవం బ్రోచర్‌ను ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు శనివారం ఆవిష్కరించారు. ఎంఈఓ పాల్గొన్నారు.



శివరాత్రి ఉత్సవ ఏర్పాట్ల పరిశీలన

అమరావతి : అమరేశ్వరాలయంలో ఈనెల 5 నుంచి ప్రారంభమయ్యే మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను శనివారం అధికారులు పరిశీలించారు.

శేషవాహనంపై మల్లేశ్వరుడు



మంగళగిరి: గంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి బహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారు శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

ఎఫ్‌ఏ-4 టాపర్లతో ఫొటోలు దిగండి

ఉపాధ్యాయులకు డీఈఓ సూచన



ప్రత్తిపాడు: ఎఫ్‌ఏ-4 పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు సెల్ఫీ లేదా ఫొటో దిగాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ సూచించారు. వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం డీఈఓ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు టోఫెల్ విద్యాబోధన ఎలా జరుగుతుందో పరిశీలించి, మరింత మెరుగ్గా బోధించేందుకు తీసుకోవలసిన చర్యలను ఉపాధ్యాయులకు సూచించారు. ఎఫ్‌ఏ-4 పరీక్షలలో తరగతి టాపర్లుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. వారితో ఫొటోలు దిగారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిలాలోని ఉపాధ్యాయులంతా ఎఫ్‌ఏ 4 ప్రశ్న పత్రాలు విద్యార్థులకు అందించి, తరగతిలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులతో సెల్ఫీ లేదా ఫొటో దిగాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల మార్కులను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు.

శివరాత్రికి మల్లయ్యగట్టుకు లాంచీ సర్వీసులు

విజయపురిసౌత్: మహాశివరాత్రిని పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీన మాచర్ల మండలం అనుపు నుంచి ఏలేశ్వరస్వామి ఆలయానికి(మల్లయ్య గట్టు) ఏపీ టూరిజం ఆధ్వర్యంలో ప్రత్యేక లాంచీ సర్వీసులను నడపనున్నట్లు లాంచీ యూనిట్ మేనేజర్ శివారెడ్డి తెలిపారు. శనివారం విజయపురిసౌత్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 8న అనుపు నుంచి ఉదయం 6:30 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు ఏలేశ్వర స్వామి గట్టుకు లాంచీ సర్వీసులు నడపనున్నట్లు చెప్పారు.పెద్దలకు రూ.200, పిల్లలకు రూ.150గా టికెట్ ధర ఉంటుందన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలను ఉచితంగా అనుమతించనున్నట్లు పేర్కొన్నారు. అనుపులో ప్రసిద్ధి గాంచిన రంగనాథ స్వామిని దర్శించుకొని ఏలేశ్వరస్వామి గట్టుకు భక్తులు వెళ్లడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. అలాగే ఈ నెల 7,8,9 తేదీలలో జరిగే సాగరమాత పుణ్యక్షేత్రం మహోత్సవాల సందర్భంగా స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండకు ప్రత్యేక లాంచీ సర్వీసులు నడపనున్నట్లు పేర్కొన్నారు.

సెకండియర్ పరీక్షలు ప్రశాంతం

- జిల్లా వ్యాప్తంగా 92 కేంద్రాల్లో నిర్వహణ
- 26,380 మంది ఇంటర్ విద్యార్థులు హాజరు



గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా ద్వితీయ సంవత్సర పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా పరీక్షలకు దరఖాస్తు చేసిన 26,855 మంది విద్యార్థుల్లో 26,380 మంది హాజరయ్యారు. జిల్లాలో ఎక్కడా మాల్‌ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదు. ఇంటర్మీడియెట్ ఆర్‌ఐఓ జీకే జుబేర్ శారీరక వైకల్యం గల విద్యార్థులకు పరీక్ష కేంద్రంగా కేటాయించిన గుంటూరులోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్దే ఉండి, విద్యార్థులను స్వయంగా పరీక్షా కేంద్రంలోకి పంపారు. ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల జిల్లా అత్యున్నత స్థాయి కమిటీ సభ్యులతో పాటు డీఈసీ సభ్యులు, పోలీసు, రెవెన్యూ అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లావ్యాప్తంగా 16 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

రహదారులు రయ్..రయ్

మరో రెండు, మూడు రోజుల్లో ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి పనులు

- ఆ మేరకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నాం
- ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని వెల్లడి



ఏటీ అగ్రహారం మెయిన్‌రోడ్డును పరిశీలిస్తున్న మంత్రి విడదల రజని, మేయర్ కావటి తదితరులు

నెహ్రూనగర్: దీర్ఘకాలంగా పెద్ద సమస్యగా ఉన్న ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి పనులను మరో రెండు, మూడు రోజుల్లో ప్రారంభించబోతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి ప్రాంతాన్ని నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడుతో కలిసి మంత్రి విడదల రజిని శనివారం సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి పనులు మరో రెండు, మూడు రోజుల్లో ప్రారంభించి శరవేగంగా పూర్తిచేస్తామని చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం మొత్తం రూ.22 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. వర్క్ ఆర్డర్ కూడా జారీ చేశామన్నారు. అగ్రిమెంట్ పూర్తయిన వెంటనే రెండు, మూడు రోజుల్లో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు.

రూ.22కోట్లతో ఏటీ అగ్రహారం రోడ్డు..

ఏటీ అగ్రహారం ప్రధాన రహదారిని అత్యంత సర్వాంగ సుందరంగా నిర్మించబోతున్నామని చరిత్రలో నిలబడేలా రోడ్డు ఉండబోతోందన్నారు. సెంట్రల్ లైటింగ్, రెండు వైపులా డ్రెయిన్లు, డబుల్ రోడ్డు.. ఇలా ఎంతో ప్రత్యేకంగా ఈ రహదారి ఉంటుందని చెప్పారు. రోడ్డుకిరువైపులా డ్రెయిన్ల కోసం ఏకంగా రూ.4 కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు. మంచినీటి పైపులైను ఏర్పాటుకు రూ.1.7 కోట్లు, సెంట్రల్ లైటింగ్ కోసం రూ.68 లక్షలు, జీఎస్‌బీ రోడ్ల కోసం రూ.కోటి, ప్రధాన రహదారి కోసం రూ.6 కోట్లు, మిగిలిన మొత్తం నష్టపరిహారం కింద ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. దీర్ఘకాలంగా ఈ రహదారి సమస్య ఉందని, ఎట్టకేలకు పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఈ ఐదేళ్లలో ఏకంగా రూ.500 కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, రోడ్లు, డ్రెయిన్లు.. ఇలా అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేపడుతున్నామన్నారు. పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే 5 డివిజన్ల ప్రజలకు ఎంతో ఉపశమనం లభిస్తుందని చెప్పారు.

అభివృద్ధికి ఏటీ అగ్రహారం రోడ్డు నిదర్శనం

గుంటూరు నగరంలో తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఏటీ అగ్రహారం రహదారి ఒక ఉదాహరణగా నిలుస్తుందని మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు తెలిపారు. దశాబ్దాలుగా నిర్మాణానికి నోచుకోని ఎన్నో రహదారులకు తమ హయాంలో మోక్షం లభించిందన్నారు. ఏటీ అగ్రహారం రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి రూ.5 కోట్లు నష్టపరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, పలు ప్రభుత్వ సంస్థల చైర్మన్లు, సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు వ్యయం ఇలా..

రోడ్డు కిరువైపులా డ్రెయిన్లకు	: రూ.4 కోట్లు
మంచినీటి పైపులైను ఏర్పాటుకు	: రూ.1.7 కోట్లు
సెంట్రల్ లైటింగ్‌కు	: రూ.68 లక్షలు
జీఎస్‌బీ రోడ్ల కోసం	: రూ.కోటి
ప్రధాన రహదారి కోసం	: రూ.6 కోట్లు
ఇళ్లు కోల్పోయినవారికి ఇచ్చిన పరిహారం	: రూ.5.49 కోట్లు
ఇతరత్రా ఖర్చులు	: రూ.3.13 కోట్లు
మొత్తం	: రూ.22 కోట్లు
ఐదేళ్లలో 'పశ్చిమ'లో అభివృద్ధి పనుల కోసం వెచ్చించిన మొత్తం	: రూ.500 కోట్లు

సిద్ధం సభకు సన్నద్ధం

- గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల ముఖ్యనేతలతో ఎంపీ విజయసాయి రెడ్డి భేటీ
- సభ ఏర్పాట్లపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ విజయసాయిరెడ్డి, వేదికపై నేతలు అంబటి రాంబాబు, కాకాణి, నేదురుమల్లి, బీద మస్తాన్ రావు, చెవిరెడ్డి, బాలినేని, మోపిదేవి, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు

ఒంగోలు: ఈనెల 10న మేదరమెట్ల సమీపంలో నిర్వహించనున్న సిద్ధం సభ పోస్టర్ ఆవిష్కరణ, సన్నాహక సమావేశం ఒంగోలులో శనివారం నిర్వహించారు. ఒంగోలులోని స్థానిక వీకేబీ రెస్టారెంట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు, గుంటూరు, బాపట్ల జిల్లాల కో–ఆర్డినేటర్ వి.విజయసాయిరెడ్డి, రీజినల్ కో–ఆర్డినేటర్, ఒంగోలు పార్లమెంట్ సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. తొలుత ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పరిశీలకులు, సమన్వయకర్తలతో విజయసాయిరెడ్డి భేటీ అయ్యారు. కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, అంబటి రాంబాబు, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, లోక్‌సభ సభ్యులు మద్దెల గురుమూర్తి, ఆదాల ప్రభాకరరెడ్డి, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ, బీదా మస్తాన్‌రావు, మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్సీలు పోతుల సునీత, తలశిల రఘురాం, తూమాటి మాధవరావు, శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్, కుందురు నాగార్జున రెడ్డి, అన్నా రాంబాబు, మేకపాటి విక్రమ్ రెడ్డి, దర్శి ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, చీరాల ఇన్‌చార్జి కరణం వెంకటేష్, వేమూరు ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, అద్దంకి ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి, పొన్నూరు ఇన్‌చార్జి అంబటి మురళీకృష్ణ, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ విభాగం ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హాజరైనవారిలో వరికూటి, అన్నా రాంబాబు, అంబటి మురళీకృష్ణ, బత్తుల బ్రహ్మానందరెడ్డి, దేవినేని మల్లిఖార్జునరావు తదితరులు

జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి సర్వే

కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు వెస్ట్: సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక విధానాలు అమలు చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈల పనితీరును మెరుగుపరచేందుకు, వారికి అవగాహన కల్పించేందుకు సర్వేను ప్రారంభించారన్నారు. దీంట్లో భాగంగా జిల్లాలోని పరిశ్రమలను గుర్తించి, వివరాలు నమోదు చేసి మొత్తం అందర్నీ ఒకే డేటాబేస్‌లోకి తీసుకువస్తారన్నారు. దీనిని ఏపీఎంఎస్ఎంఈ వన్‌పోర్టల్‌కు అనుసంధానిస్తారన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ ఈ సర్వేలో పాల్గొంటారని చెప్పారు. ఈ నెల 20వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. దీనికి సంబంధించి సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు సర్వేకు పూర్తిగా సహకరించాలని కోరారు. అనంతరం కలెక్టర్, పరిశ్రమల శాఖ జీఎం మదన్‌మోహన్ శెట్టి, డీడీ సుధాకర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ గోపీకృష్ణ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకం...

రానున్న ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులు అత్యంత సమర్థంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి తెలిపారు. శనివారం రాత్రి స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన వివిధ కమిటీల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వివిధ బృందాలకు నోడల్ అధికారులను నియమించామన్నారు. ఎన్నికల నియమావళి, విధి విధానాలను బాగా అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియా, ఈ–పేపర్లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, ఇతర ఆడియో, వీడియోలు, పబ్లిసిటీ తదితర అంశాలను పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడ్డ బంగారం, నగదు, ఇతర వస్తువులను ఎలా సీజ్ చేయాలో అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. డీఆర్‌ఓ పెద్దిరోజా, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ కె.స్వాతి, ఆర్డీఓ శ్రీకర్, అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి

- ప్రజల సూచనలు, సలహాలు స్వీకరిస్తాం
- రౌడీషీటర్ల బైండోవర్
- మహిళల భద్రతకు ప్రణాళిక
- ఎన్నికలకు పటిష్ట బందోబస్తు
- 'సాక్షి'తో గుంటూరు ఎస్పీ తుషార్ డూడీ



సాక్షి ప్రతినిధి, గుంటూరు: గుంటూరు నగరంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు గుంటూరు ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. దీని కోసం ఒక ప్రత్యేక నెంబర్‌ను కేటాయించి ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన చెప్పారు. జిల్లాలోని పలు అంశాలపై ఆయన సాక్షి ప్రతినిధితో మాట్లాడారు.

- నగరంలో ఎక్కడెక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నాయి, వాటిని అధిగమించడానికి ఏం చేయలనే అంశంపై చర్చిస్తామన్నారు. గుంటూరు నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతున్నందున దీనికి అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు.
- జిల్లాలో కూడా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, వాటి నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు.
- బైక్ రేసింగ్‌లు, రాంగ్‌రూట్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.
- జిల్లాలోని మహిళల భద్రత, రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. మహిళలపై జరిగే నేరాలను నియంత్రించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రులు, బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు, ముఖ్యమైన రద్దీ ప్రాంతాల్లోనూ వారికి రక్షణ ఉండేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా ఆపద తలెత్తితే తమను తాము కాపాడుకునేందుకు తక్షణ చర్యలేంటి అనే విషయాలపై అవగాహన కల్పిస్తామన్నారు.
- విద్యార్థినులు ఉదయం, సాయంత్ర వేళల్లో పాఠశాలలు, కళాశాలలు వెళ్లి వచ్చే సమయంలో పోలీసుల గస్తీ మరింత ముమ్మరం చేస్తామని, మహిళలకు రక్షణగా పోలీసులు ఉన్నారనే భావనను ప్రజల్లోకి తీసుకువస్తామని అన్నారు.

ముఖ్యమైన ప్రాంతాల్లో చెక్‌పోస్టులు..

ఎన్నికల బందోబస్త్ సక్రమంగా నిర్వహించేందుకు సీఏఎస్ఎఫ్ బలగాలతోపాటు ఏఆర్ సిబ్బంది రంగంలోకి దిగనున్నారని ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. వారు జిల్లాలో ఉండేందుకు, ఎన్నికలను పర్యవేక్షించేందుకు ఇప్పటికే పలు భవనాలను పరిశీలించామని, అందులో వారికి కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టామన్నారు.

- జిల్లాలో సమస్యాత్మక పట్టణాలు, గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు.
- ఎన్నికల ముందు నుంచే బైండోవర్లు చేయడం ద్వారా ఎటువంటి అవాంఛనీయ చర్యలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.
- సమస్యాత్మకమైన పట్టణాలు, గ్రామాలపై దృష్టి పెట్టడమే కాకుండా అవసరమైతే పోలీసు కవాతు నిర్వహిస్తామన్నారు. ఏదైనా అల్లర్లు జరిగితే ఆ కుటుంబాలు ఏస్థాయిలో కుటుంబ, ఆర్థికపరంగా నష్టపోతారనేది అవగాహన కల్పిస్తామని ఎస్పీ తెలిపారు.
- ఇప్పటికే జిల్లాలోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న సుమారు 7 వేల మందిపై బైండోవర్ కేసులు నమోదు చేయించామన్నారు.
- ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులతో పాటు పట్టణాల్లోని ముఖ్యమైన ప్రాంతాల్లో చెక్‌పోస్టులు కొనసాగుతాయి. 24/7 విడతలు వారీగా విధులు నిర్వర్తించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. అక్రమంగా మద్యం, గంజాయి తరలించే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది.

అసాంఘిక శక్తులపై నిఘా..

జిల్లాలో అసాంఘిక శక్తులపై నిఘా తీవ్రతరం చేశామన్నారు. రౌడీల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎటువంటి గొడవలకు దిగినా తీవ్రమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

- వివిధ కేటగిరి రౌడీషీటర్ల కదలికలపై నిత్యం నిఘా ఉంది. ఏయే పనులకు వెళ్తున్నారు, స్థానికులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, చిన్నపాటి వివాదాల్లో ఏమైనా ఉంటున్నారా లేదా చాప కింద నీరులా ఏదైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారా అనే అంశాలపై వివరాలు సేకరిస్తున్నామన్నారు.

నేడు జిల్లావ్యాప్తంగా 'పల్స్ పోలియో'

- 2,12,027 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యం
- డీఎంహెచ్‌ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి



పల్స్‌పోలియో ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ

గుంటూరు మెడికల్: జిల్లావ్యాప్తంగా ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొర్రా విజయలక్ష్మి చెప్పారు. శనివారం గుంటూరు డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆదివారం జరిగే పల్స్‌పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధి బారిన పడకుండా కాపాడాలని పిలుపునిచ్చారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు బూత్ యాక్టివిటీ జరుగుతుందన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులు 2,12,027 మందికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ సందర్భంగా పల్స్‌పోలియోపై నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు.

ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్

గుంటూరు ఎడ్యుకేషన్:పాత పొన్నూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్‌డబ్ల్యూ) సెకండరీ గ్రేడ్ టీచర్ టి.విజయకుమార్‌ను సస్పెండ్ చేస్తూ డీఈఓ పి.శైలజ శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. పాఠశాలకు హెచ్‌ఎంగా వ్యవహరిస్తున్న విజయకుమార్ విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో పాటు అసాంఘిక కార్యాకలాపాలు నిర్వహిస్తున్న విషయమై ఫిర్యాదులు అందాయి. విచారణ జరిపించిన డీఈఓ శైలజ సదరు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేశారు. అదే విధంగా ఇదే పాఠశాలకు చెందిన మరొక ఎస్జీటీ షేక్ నజీర్ అహ్మద్ బాలికలతో అలసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ఆయనపై ఒక క్రిమినల్ కేసు నమోదు కావడంతో ఆ ఉపాధ్యాయుడిని సైతం సస్పెండ్ చేశారు.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

గుంటూరు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 93986 05751 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
తాడికొండ	రూ.545/-	తెనాలి	రూ. 535/-
గుంటూరు వెస్ట్	రూ.920/-	పొన్నూరు	రూ. 700/-
గుంటూరు ఈస్ట్	రూ.680/-	ప్రత్తిపాడు	రూ. 790/-
మంగళగిరి	రూ.605/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 95536 92031

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

03-03-2024

పౌర హక్కుల సంఘ జిల్లా అధ్యక్షుడిగా ఎన్వీ

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘ జిల్లా అధ్యక్షుడిగా 2024–26 సంవత్సరాలకు విద్యావేత్త, న్యాయవాది ఎన్వీ నరసింహారావు ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ టి.రాజారావు, రాష్ట్ర నాయకులు పి.రాజారావు సమక్షంలో తాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐదు దశాబ్దాల పౌర హక్కుల సంఘ స్వర్ణోత్సవాలు ఈ నెల 9, 10వ తేదీల్లో హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన భవనంలో జరుగుతున్నట్లు చెప్పారు. రాజ్యాంగబద్ధంగా ప్రజలకు దక్కిన పౌర హక్కులను అందించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమవుతున్న ప్రతిసారీ పౌర హక్కుల సంఘం ప్రజల తరపున పోరాడుతోందని చెప్పారు. ప్రకటన విడుదల చేసిన వారిలో డాక్టర్ వీరేశలింగం, వి.ప్రభాకర్, సీహెచ్ కోటేశ్వరరావు, జి.గోపీనాథ్ ఉన్నారు.

మంగళగిరి వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుంటుంది

- మురుగుడు లావణ్యను ప్రజలు ఆశీర్వదిస్తారు
- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)

మంగళగిరి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మంగళగిరి అసెంబ్లీ సీటును వైఎస్సార్ సీపీ ఖచ్చితంగా కైవసం చేసుకుంటుందని, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మురుగుడు లావణ్యను ప్రజలు ఆశీర్వదిస్తారనే నమ్మకం తనకు ఉందని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న వై నాట్ 175 నిర్ణయానికి అనుగుణంగా అందరం పని చేయాలని నిశ్చయించుకోవడం జరిగిందన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్తగా మురుగుడు లావణ్య పేరును ప్రతిపాదించారన్నారు. తాను మొట్టమొదటి నుంచి ఒకటేమాట చెప్పుకుంటూ వస్తున్నానని, బీసీ అభ్యర్థి ఎవరికి సీటు ఇచ్చినా మనస్ఫూర్తిగా పని చేస్తామన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్కే

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని వాటిని చూసి ఎక్కడ మరోసారి అపజయం పాలు అవుతామనే భయంతో లేనిపోని విమర్శలు ప్రతిపక్షాలు చేస్తున్నాయని మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) అన్నారు. శనివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని ఐటీసీ వద్ద బాబూ జగజ్జీవన్‌రామ్ చర్మకారుల భవన ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి, ఎథిక్స్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావుతో కలసి విచ్చేశారు.

వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యం

- ఎంపీ అయోధ్యరామిరెడ్డి
- నేతలతో ఎమ్మెల్యే కిలారి భేటీ

పట్నంబజారు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమని ఎంపీ అయోధ్యరామిరెడ్డి స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య శనివారం బృందావన్ గార్డెన్స్‌లోని పార్టీ రీజనల్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కిలారి రోశయ్యకు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా, పార్టీ నాయకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, ఎంపీ అయోధ్య రామిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా కిలారి రోశయ్యని పార్టీ అధిష్టానం నియమించడం సంతోష దాయకమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలుపు బాట పట్టిస్తాయని వెల్లడించారు. కిలారి రోశయ్య మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గ అభ్యర్థులను గెలిపించుకునేందుకు పాటు పడతామన్నారు. తనపై నమ్మకంతో సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ సంక్షేమాన్ని ప్రతి పేదవాడికి దగ్గర చేర్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ నేత మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పరిపాలన కొనసాగిందన్నారు. మేలు చేకూర్చిన ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.



ఎమ్మెల్యే రోశయ్యను సత్కరిస్తున్న ఎంపీ అయోధ్య రామిరెడ్డి, మోదుగుల, ముస్తఫా

దళిత బహుజన మహాకావ్యం 'ఈ దేశం మాది'



పాత గుంటూరు: దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కత్తి పద్మారావు రచించిన 'ఈ దేశం మాది' పుస్తకం దళిత బహుజన మహా కావ్యమని అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. రాజాగారి తోటలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శనివారం దళిత మహాసభ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ సంస్కృతి మేళా సభ నిర్వహించారు. కార్యక్రమానికి గద్దం విజయరావు అధ్యక్షత వహించారు. అనంతరం కత్తి పద్మారావు రచించిన 'ఈ దేశం మాది' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నల్ల గంగాధర్, మాల్యాద్రి, తంగిరాల సోనీ, అశోక్, శిఖా ఆకాష్, రవి సిద్ధార్థ, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పరం జ్యోతి పాల్గొన్నారు.

ANDHRA LOYOLA INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY
(Approved by AICTE, Recognized by Govt of A.P., Affiliated to JNTU, Kakinada)
GOVT.POLYTECHNIC POST, VIJAYAWADA-520008, Ph:0866-2476161.

WANTED FACULTY
Applications are invited for the post of
- Asst.Prof for CIVIL, Mechanical, EEE, ECE and CSE. Qualification : M.Tech.
- Asst.Prof - MBA (Finance) - Quali : MBA (Finance)
- Asst.Prof in Maths, Physics - Quali : MSC.
- Aptitude, Reasoning and coding Trainer. Quali - M.Sc(Computers/Maths) MCA.

NON-TEACHING Attenders, Gardeners.
Eligible candidates may submit their application along with a detailed resume, two passport-size photographs and photocopies of certificates so as to reach the undersigned by 15-03-2024.
Date : 03-03-2024 Sd/- SECRETARY

నమ్మించి.. వంచించి.. బెదిరించి!

- నంబూరులో ప్రేమ పేరుతో యువకుడి మోసం
- చంపుతానని బెదిరించడంతో మనస్తాపంతో యువతి బలవన్మరణం
- మృతురాలి బంధువుల ఆందోళన



మృతురాలు బాల తిరుపతమ్మ

పెదకాకాని: ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించిన యువకుడు మోసం చేయడమే కాకుండా చంపుతానని బెదిరించడంతో అన్ని విధాలా మోసపోయిన యువతి చివరకు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన పెదకాకానిలో చోటు చేసుకుంది. మృతురాలి తల్లి నాగలక్ష్మి కథనం ప్రకారం.. మండలంలోని నంబూరు గ్రామానికి చెందిన కేశన నాగలక్ష్మి, వేణుగోపాల రావుకు కుమారుడు, కుమార్తె సంతానం. కుమార్తె బాల తిరుపతమ్మ ఇంటర్మీడియెట్ వరకూ చదువుకుని ఇంటి వద్దనే ఉంటోంది. పక్క వీధిలో ఉంటున్న ఆర్థల పూర్ణచంద్ర రావుతో బాల తిరుపతమ్మకు పరిచయం ఏర్పడింది. వారి పరిచయం కొద్దిరోజులకు ప్రేమగా మారింది. పూర్ణచంద్రరావు వివాహం చేసుకుంటానని నమ్మించి సహజీవనం చేశాడు. కొంతకాలానికి మరొక యువతితో నిశ్చితార్థం పెట్టుకోవడంతో బాల తిరుపతమ్మ నిలదీసింది. ఈ వ్యవహారం పోలీసుస్టేషన్ వరకూ వెళ్లింది. పెద్దల సమక్షంలో ఒకరినొకరు ఇబ్బంది పెట్టుకోకూడదని ఒప్పందం కుదిర్చారు. అప్పటి నుంచి బాల తిరుపతమ్మ పెదకాకాని పాతూరు ప్రాంతంలో నివశిస్తున్న ఆమె బాబాయి మల్లికార్జున రావు ఇంటిలో నివాసం ఉంటోంది. అయితే ఈనెల 1వ తేదీ సాయంత్రం తిరుపతమ్మ నివశిస్తున్న ఇంటికి వెళ్లిన పూర్ణచంద్రరావు 'తనకు మరొక యువతితో వివాహం కుదిరిందనీ, తన పెళ్లికి నీవే అడ్డుగా ఉన్న నేపథ్యంలో నువ్వు చస్తావా లేక నన్ను చంపమంటావా' అంటూ బెదిరించాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన తిరుపతమ్మ జరిగిన సంఘటనను కుటుంబ సభ్యులకు తెలియజేసింది. శనివారం తెల్లవారుజామున వంటగదిలో ఇనుప రాడ్డుకు చీరతో ఉరి వేసుకుని చనిపోయింది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతురాలి తల్లి నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు పూర్ణచంద్రరావుపై కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు తల్లి, బంధువులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. నిందితుడు పూర్ణచంద్రరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

నేడు, రేపు ఉన్నత విద్యా ప్రణాళికా బోర్డు సమావేశాలు

తాడికొండ: ఏపీ స్టేట్ కౌన్సిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఆది, సోమవారాల్లో ఏపీ ఉన్నత విద్యా ప్రణాళికా బోర్డు సమావేశాలు తమ విశ్వ విద్యాలయంలో నిర్వహించనున్నారని వీఐటీ ఏపీ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ఎస్‌వీ కోటారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వ విద్యాలయాల్లో వైబ్రెంట్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్‌ను పెంపొందించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో ఇలాంటి సమావేశాన్ని నిర్వహించే గౌరవం పొందిన మొట్ట మొదటి ప్రైవేటు విశ్వ విద్యాలయం తమ వర్సిటీ నిలిచిందన్నారు. ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డు ఛైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి ఈ సమావేశాన్ని ప్రారంభించనున్నారని, గౌరవ అతిథులుగా ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు, చీఫ్ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్, విద్యా శాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ, ఏపీఎస్‌సీహెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం పాల్గొంటారని తెలిపారు.

మత్తు పదార్థాల తయారీ ముఠా గుట్టురట్టు

- ఇద్దరు నిందితుల అరెస్ట్
- ఖరీదైన మిథంఫిటమిన్ స్వాధీనం



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ రంగారెడ్డి

నగరంపాలెం: మత్తు పదార్థాల తయారీ ముఠా గుట్టు రట్టును ఎస్ఈబీ (సెబ్) గుంటూరు–2 స్టేషన్ పోలీసులు చేధించారు. మత్తు పదార్థాల వ్యాపారి, అతని స్నేహితుడైన ఆర్ఎంపీని అరెస్ట్ చేశారు. రూ.21 లక్షలు ఖరీదు చేసే 350 గ్రాముల మిథంఫిటమిన్ (మెథ్) మత్తు పదార్థం, రూ.12.3 వేలు, ఒక ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గుంటూరులో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో సెబ్ గుంటూరు సూపరింటెండెంట్ ఎల్.రంగారెడ్డి, సెబ్–2 సీఐ బి.లతతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. ముందస్తు సమాచారంతో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు గుంటూరు నగరంలోని శ్రీనివాసరావుపేట 12వ వీధిలో ఉంటున్న 55 ఏళ్ల వాశెపల్లి రామకృష్ణా రెడ్డి ఇంటి వద్ద ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, 350 గ్రాముల మెథ్ మత్తు పదార్థం, మోటారు సైకిల్‌ను గుర్తించారు. ఇక రామకృష్ణా రెడ్డి వద్ద మెథ్ మత్తు పదార్థాన్ని కొనుగోలు చేసి సేవించే కృష్ణా జిల్లా ముసునురు మండలం వలసపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ సత్యవోలు నాగప్రసాద్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. నేరం రుజువు కావడంతో ఇద్దర్ని అరెస్ట్ చేసి రూ.21 లక్షలు ఖరీదు చేసే 350 గ్రాముల మెథ్ మత్తు పదార్థం, మోటారు సైకిల్, రూ.12.370, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

'మత్తు'గా వ్యాపారం

గత కొంత కాలంగా రామకృష్ణారెడ్డి మత్తు పదార్థాల తయారీ వ్యాపారం చేసేవారు. హైదరాబాద్ నుంచి ముడి పదార్థాలను తీసుకువచ్చి మెథ్ అనే మత్తు పదార్థాన్ని తయారు చేసి విక్రయించే వాడని దర్యాప్తులో గుర్తించారు. తెలిసిన వ్యక్తులకు మాత్రమే గ్రాము రూ.6 వేల చొప్పున విక్రయించి సొమ్ము చేసుకునే వాడని తెలిపారు. గతేడాది ఆగస్టులో అతడిని నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేసి జైలుకి పంపించారు. ఇటీవల బెయిల్‌పై విడుదలై మళ్లీ ఇదే వ్యాపారానికి శ్రీకారం చుట్టారు. మెథ్ అనే మత్తు పదార్థం సేవించడం వల్ల నిద్ర రాకపోవడం, ఎక్కువ సేపు మేల్కోవడం, శరీరం ఉత్సాహంగా పనిచేస్తుందని విచారణలో వెల్లడైంది. ఈ వ్యాపారంతో తక్కువ వ్యవధిలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఒక దురాశతో తప్పుడు మార్గంలోకి పయనించినట్లు గుర్తించారు. ఆర్ఎంపీ అయిన నాగప్రసాద్, రామకృష్ణారెడ్డి కొన్నాళ్లుగా స్నేహితులు. రామకృష్ణారెడ్డి వద్ద మెథ్‌ను నాగప్రసాద్ కొనుగోలు చేసి సేవించే వాడు. ఈ కేసులో ప్రతిభ చూపిన సెబ్–2 సీఐ బి.లత, ఎస్ఐ సయ్యద్ రెహ్మాన్, హెచ్‌సీ ప్రేమ్‌కుమార్, పీసీలు సీహెచ్.అంజి, పూర్ణ, కోటేశ్వరరావులను సెబ్ కమిషనర్ ఎం.రవిప్రకాష్ అభినందించారని సూపరింటెండెంట్ తెలిపారు. అక్రమ సారా, మత్తు పదార్థాలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే సెబ్ టోల్‌ఫ్రీ నంబర్ 14500 లేదా సెబ్ కంట్రోల్ రూం నంబర్ 9491030853కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

VEHICLE FOR SALE
- KTM RC 390 Bike 2020 Model for sale, Contact : 9346633159, 7337239259

EDUCATION
- Direct 10th/Inter, B.Tech, M.Tech, MBA, MCA, B.A, B.Com, B.Sc, BBA, Diploma, M.A, M.Com, M.Sc, Final year exams(From 2nd April) Contact: 7386706839
- 10th, ఇంటర్(ఒకేసంగలో), డిగ్రీ(1–3సంగలో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥ శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt 8008145899
- అడ్మిషన్స్: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG /B.Tech/M.Tech/MBA/MCA/MS/MBBS/D/B/M ఫార్మసీ, FAST TRACK (ఫెయిల్ స్టూడెంట్) WT'S app: PH: 7993080835.

COACHING
- షార్ట్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2024. అత్యుత్తమ ఫాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్ పేట, గుంటూరు. 7396755801, 7386551911

HOME TUTIONS
- Suhass Tutions online & Home tutions available for all classes spoken hindi & spoken english also available. Cont: Vedha, M.A,B.Ed 9491984969

SPOKEN ENGLISH
- స్పోకెన్ ఇంగ్లీష్ కేవలం 35 రోజుల్లో తేలికైన పద్ధతుల ద్వారా గ్రామర్‌తో సహా పూర్తిగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. బిశ్వా అశోక్ కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట, గుంటూరు. సెల్: 7780618307, 9440181403
- ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్‌[illegible] మాట్లాడండి [illegible] ఆఫ్/ఆన్‌లైన్ క్లాసులు వాట్సాప్ ద్వారా [illegible] హాజరుకండి ప్రామాణిక, 10/4, అరండల్‌పేట, మాల కొండయ్యకాలనీ, గుంటూరు. సెల్ : 9440589029

REAL ESTATE
- రాజధాని రైతులకి కేటాయించిన కమర్షియల్/ రెసిడెన్షియల్ ప్లాట్స్ అమరావతిరోడ్ CRDA అప్రూవల్ ప్లాట్స్ 11000 నుండి 15000 & కన్వర్షన్ ప్లాట్స్ 7500 మాత్రమే. ఫోన్: 9849098989
- గుంటూరు,విజవాడ,Hyd,మంగళగిరి, కాజా, పెదకాకాని,గోరంట్ల,లాం, GPR, జనచైతన్య, రామకృష్ణ, [illegible],మెగాసిటీ,రాజధాని ప్లాట్స్, పొలాలు అ/కొ॥ స్పాట్ రిజిస్ట్రేషన్. 8639001165, 9849473838
- గుంటూరుసిటీ గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్స్ అ॥/కొ॥ జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 7382396677
- ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా, కాంట్రాక్ట్ పద్ధతిన ఇళ్ళు కట్టించి ఇవ్వబడును. స్పందమాత ఎంటర్‌ప్రైజెస్, అడవితక్కెళ్ళపాడు రోడ్డు,నల్లపాడు పోలీస్‌స్టేషన్ ఎదురు, గుంటూరు. ప్రొ॥ కె.సోమశేఖరరావు. 9885043899
- గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ప్లాట్లు అమ్మదలచినా, కొనదలచినా సంప్రదించగలరు. 6281494079
- అమరావతి రాజధాని ప్రాంతము, తాడికొండ అమరావతి మెయిన్‌రోడ్ కి సమీపంలో XXX కంపెనీ ఎదురు, ఓపెన్‌ప్లాట్స్ మరియు కమర్షియల్ ప్లాట్స్ కలవు. గజం॥6000–9000 9398827509

COMMERCIAL SALE
- గుంటూరు 80ft మెయిన్ రోడ్ ఫేసింగ్‌లో 3BHK 60లక్షలు (21000 అద్దె), 2BHK 41లక్షలు.(14500 అద్దె) 15సం॥ రెంటల్ అగ్రిమెంట్‌తో ప్రతి నెల మీ అకౌంట్లో మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్ 3rd ఫేస్‌లో JLE సినిమాస్ దగ్గరలో ప్రాజెక్ట్ మేనేజర్: 9441692934

FLAT FOR SALE
- గుంటూరు కొత్తపేట నందు అన్ని సౌకర్యాలతో నూతనంగా నిర్మిస్తున్న తూర్పు పడమర ఫేసింగ్ గల 1365 Sft, 2BHK ఫ్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్రదించండి. 9703888477, 7702325888
- 4250Sqft, 4BHK Dy +3 Cars Parking, Flats for Sale. Near Kanakadurgamma Vaaradhi, Tadepalli. Ph: 9246495788/99
- గుంటూరు SVN కాలనీకి ఆనుకొని ఉన్న తారక రామానగర్ 9వలైను మెయిన్‌రోడ్‌లో పాయింటీ హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 3000 Sft. గల ఇండిపెండెంట్ ఫ్లాట్స్ అమ్మబడును. 9246968855
- 3BHK Fully Furnished Flat for Sale 2100 sft, Ready to Occupation Each Floor One Flat Only, Guntur to Kakani Road, Opp Omega Hospital, Beside AS Convention Road, Contact: 9246505033

HOUSE FOR SALE
- గుంటూరు సిటీ అమరావతిరోడ్ శివగిరి వ్యాలీ సమీపంలో 215చ॥గ॥ స్థలం డ్యూప్లెక్స్ లేక G+1 ఇండిపెండెంట్ హౌస్ 2500Sft నుండి చ॥అ॥ 6200/- గ్రౌండ్‌వాటర్, మున్సిపల్‌లైన్, బ్యాంక్‌లోన్. 9849510021
- రోజుకు 10వేలు ఆదాయం తెచ్చే గెస్ట్ హౌస్ లు , ఎక్కువ అద్దెలు వచ్చే క్రొత్త ఇళ్లు/అపార్ట్ మెంట్స్ అమ్మకం. సంప్రదించండి 93462 07177

LAND FOR SALE
- బాపట్ల పటేల్‌నగర్, 1వలైను చివర హనుమంత రావు కాలనీ అగ్రిప్రక్కన 5వలైన్ 6 1/2 సెంట్లు అమ్మబడును. సెంటు-7,50,000/- సంప్ర॥ 8500420251, 8500420252
- మంగళగిరి – చినకాకానిపేట హైవేలో కాటూరి మెడికల్ కాలేజి మెయిన్‌రోడ్‌కు దగ్గరలో వెంచర్ / గోడౌన్ / ఇన్వెస్ట్‌మెంట్‌కు అనువైన ఎ 1.70 సెంట్లు పొలము అమ్మబడును. సంప్ర. 90006 30293
- 14AC Sandal Coconut Garden Near RJY Airport Nandrada 2) 7AC Mango garden Near Bhimvaram Sivadevuni Chikkala 3) 10 AC Near Kaza toll plaza Guntur. Ph: 9502724444

OLD BUILDINGS
- పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419
- పాతబిల్డింగులు,రేకులషెడ్లు,పెంకుటిల్లు,పగలగొట్టి నేలమట్టం చేసి ఇవ్వబడును. పాత కలప కొనబడును. దర్వాజాడోర్‌లు, కిటికీడోర్‌లు టేకు లేదా మారుజాతి కలపతో తయారుచేసి ఇవ్వబడును. 8639394993

PLOT FOR SALE
- లక్కీ ప్లాట్స్ 33×62 కొలతలు గల 230 చ.గ.ల ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మబడును. చ.గ.9వేలు మాత్రమే. నల్లపాడు మున్సిపల్ పరిధి తురకపాలెం దగ్గర, స్వీట్ గ్రౌండ్ వాటర్. అప్రూవ్డ్. 9573625599
- తెనాలి గుంటూరు మధ్యలో సంగం జాగర్లమూడి విజ్ఞాన్ కాలేజ్ దగ్గర గజం 8200, 30అడుగుల రోడ్ హైవేకి దగ్గర కాల్ : 8341323726
- గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్ ఫేస్–2 శ్రీరామ్‌నగర్‌లో ఇళ్ళకి మధ్యలో మెయిన్ రోడ్ దగ్గరగా పడమర ఫేసింగ్ కలిగిన 300 గజాలు స్థలం అమ్మబడును. సంప్ర॥ 9490185765
- రాజధాని అమరావతి రోడ్డులో/ఢిల్లీ పబ్లిక్ స్కూల్(లాం) ఎదురుగా/మరియు తాడికొండ × రోడ్స్ దగ్గరలో APCRDA అప్రూవ్డ్ వెంచర్స్‌లో / ఓపెన్ ప్లాట్స్ కొరకు సంప్ర॥ 9701486924
- కొలతలు = 44x81= 396 గజాలు. గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్‌లో సెకండ్ ఫేస్ శ్రీరామ్ నగర్ తూర్పు ఫేస్ కలిగిన 396 గజాలు స్థలము అమ్మబడును. డైరెక్ట ఓనర్ కాంటాక్ట్ : 94901 85765

SITE FOR SALE
- గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్ ఫేస్ 11లో ఇళ్ళకి మధ్యలో మెయిన్ రోడ్ దగ్గరగా పడమర ఫేసింగ్ కలిగిన 148 గజాల (23.5x56) స్థలము అమ్మబడును. డైరెక్ట ఓనర్ కాంటాక్ట్ : 63058 74799
- గుంటూరు నుంచి అమరావతి వెళ్ళే దారిలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రక్కన నివాసయోగ్యమైన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కలవు. ఫోన్ : 99591 27008

TOLET
- 2 షాపులు(షట్టర్స్) – అతి తక్కువ అద్దె గుంటూరులో మంచి ఏరియా – సచివాలయం గల బిల్డింగ్, వెంటనే చేరిన వారికి రాయితీ. సంప్ర॥ 9703653423
- Sriya Homes, Flat No.102, 8th Lane, Syamala Nagar is Available for Rent. Expected Rent p.m is Rs. 13,000/- (Negotiable). Cont : 90521 81919, 90520 11919

LEASE / RENT
- గుంటూరు సిటీ, చంద్రమౌళీనగర్ 5–6 లైన్ల మధ్యలో UBI BANK బిల్డింగ్ పైన ఉన్న 3 & 4 ఫ్లోర్స్ ఒక్కొక్కటి 2500 Sft అద్దె/ లీజుకు కలదు. సం. 9885064905

SERVICES
- మీరు పోగొట్టుకున్నా / కాలిన / చిరిగినా /10th, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికేట్స్ తెప్పించబడును. సర్టిఫికేట్స్ కరెక్షన్ పేరు మార్పిడికి గైడెన్స్, స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు 9849185616

ALCOHOL
- త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి త్రాగే వారికి తెలియకుండా మా ఆయుర్వేదిక మందుతో మాన్పించవచ్చు సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్ 9652899899.

BUSINESS OFFER
- రెస్టారెంట్ బిజినెస్ పెట్టాలని ఉందా? ఫ్రాంచైజ్ కొరకు మా వద్ద 4 బ్రాండ్లు ఉన్నాయి. వివరాలకై సంప్రదించండి: 8328433913.

BOREWELLES
- విజయ బోర్‌వెల్స్‌4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & ఫ్లేసింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా, L.V.R. క్లబ్ ప్రక్కన, గుంటూరు. 9866222717, 9848183887

FOR SALE
- Tejas Couture(Boutique)- A fully furnished successfully running womens boutique in a prime location with all machines and a goodwill of 10years for sale. 9908420480

KENNELS
- అన్ని రకముల డాగ్స్‌కు ట్రైనింగ్ ఇవ్వబడును. మీ ఇంటికి వచ్చి డీ వార్మింగ్, వాక్సిన్ వేయబడును. డాగ్ ట్రైనర్, గుంటూరు. సంప్ర॥ 8390845877

చెదల నివారణ
- చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ An ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లావణ్య పెస్ట్ కంట్రోల్ పట్నం బజారు, గుంటూరు. 8978672824, 9848131213

ఓల్డేజ్ హోం
- సాయి హోంకేర్ & ఓల్డేజ్: వృద్ధులకు, పేషంట్లకు అన్ని రకముల సేవలకు 24 గం. అటెండర్స్‌ను పంపగలము. (ఆయాలు, అటెండర్స్ కావలెను జీ+భో+వ ఫ్రీ) 7569630177, 8398866009.

PASSPORT MISSING
- I, Taduvai Kusumamba W/o Taduvai Venkata Subbarao, Dr.No.: 7-1-33/2, Railway Station raod, Sattanapalli town & Mandal, Palnadu (Dist), I Lost my Passport No. T3500622 on 01-12-23 while given for xerox, if any one found pls cont: 8309754133

WANTED
- ఉచితంగా కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ ఎలక్ట్రీషన్ & బ్రాడ్‌బ్యాండ్ టెక్నీషియన్ కోర్సును నేర్పించి ఉద్యోగం చూపించబడును. ఉచిత వసతి+భోజనం. వ:18–35సం॥, గుంటూరు. 9133444985/ 89
- అర్జెంట్‌గా కావలెను. English Trainer, Computer Trainer, Broadband, Female Warden, Techinician, Trainer ఫిరంగిపురం, గుంటూరు. 9951279788, 6305682324
- గుంటూరు సిటీలో రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్ కొరకు ఇన్సూరెన్స్ ఏజెంట్స్, విశ్రాంత ఉద్యోగులు (స్టేట్ & సెంట్రల్) RMP డాక్టర్స్, కాలేజీ PRO's, మ్యారేజ్ బ్రోకర్స్, ఈవెంట్ ఆర్గనైజర్స్, గృహిణులు, స్టూడెంట్స్ వివిధరంగాల మార్కెటింగ్ వారు జీతం లేదా కమీషన్.6281063695
- Wanted Teachers for all subjects from LKG to X in E.M and PET. Computer, Communication skills. 9908083054. Attractive Salary & prompt payment
- Wanted PG qualified teachers for Maths, Physics, Chemistry and Botany from 6th to 10th, office staff, Computer Operator, Ayas @ Oxford Residential School, Yerrabalem, Mangalagiri. 9293109109
- బెడ్ రెస్ట్ పేషెంట్‌ను చూసుకొనుటకు అటెండెంట్ బాయ్ కావలెను. ఏజ్ 35సం॥, టైమింగ్స్ 9–8. సం॥ 8686556126
- జీతం నెలకు 15,000/- షాపులో పనిచేయుటకు సేల్స్‌మెన్ 2సం॥ అనుభవం ఉండవలెను. అర్హత ఇంటర్ పాస్/ఫెయిల్ 26సం॥పై వారు సంప్ర॥ 7013803300
- Wanted D.Ed/ Graduate Lady Teachers for Pre-Primary and Primary Classes. Salary is negotiable. Sri Satya Sai ideal School, Chowtra, Guntur-3, Ph: 0863-2222114
- వాక్ ఇన్ ఇంటర్వ్యూ 04-02-2024 (సోమవారము) నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజి, కోటప్పకొండ రోడ్డు, నరసరావుపేట, ప్రోగ్రామర్స్ B.Tech/B.Sc (Computers), M.Sc (Computers)(C, Java, Python) టెలిఫోన్ టెక్నీషియన్స్, ఏసీ మెకానిక్, కాలేజీ బాయ్స్, హాస్టల్ మెస్ నందు పనిచేయుటకు క్లీనర్స్ మరియు భోజనం వడ్డించువారు కావలెను. (హాస్టల్ మెస్ నందు పనిచేయు వారికి ఉచిత వసతి మరియు భోజన సదుపాయం కలదు)
- NTR Bus Station గుంటూరు-2 డిపో గ్యారేజీ నందు ITI డీజిల్, ఫిట్టర్ చేసిన అభ్యర్థులు కావలెను. మరియు ఇంద్ర, అమరావతిA/c బస్సులలో అటెండెంట్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. 7794950661
- బోయపాలెం, మార్టూరు సమీపంలో గల ప్రముఖ స్పిన్నింగ్ మిల్లులో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఉచిత వసతి సబ్సిడీ భోజన వసతి కలదు. వెంటనే సంప్రదించండి. సెల్ : 9848091341, 9846176356
- పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్, ఇన్సూరెన్స్ మేనేజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రం హోమ్, శాలరీ+ ఇన్సెంటివ్స్ +కమీషన్, నో ఏజ్ లిమిట్, ఆఫీస్ జాబ్ ఫ్రీ/పు. 9849839400
- నిరుద్యోగ యువతకు 4నెలల కంప్యూటర్ మీద ఉచిత శిక్షణ ఇచ్చి జాబ్ చూపించబడును. అర్హత: 10th–డిగ్రీ, ఉచిత హాస్టల్ వసతి, వ: 18–30సం॥ సంప్ర॥ 9951279786, 6305682324
- Don Bosco ITI, Guntur requires instructors to teach ITI subjects: Electrical, WC & Sci and ED. Qua: ITI with CTI or Diploma or B.Tech. 9444328844
- గుంటూరు పేరెచర్ల ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు 35లోపు స్మార్ట్ ఫోన్ కలిగిఉండాలి. ఆకర్షణీయమైన జీతం సంప్ర॥ 8500405004, 7386285004
- అతిథిగృహ పుడ్స్ నందు పనిచేయుటకు మహిళలు, సేల్స్ గర్ల్స్ & పిండివంటలు చేయుటకు హెల్పర్స్ కావలెను వయస్సు 18 నుండి 35సం॥లోపు, టైం॥8am–8pm, 9am–9pm, జీతం॥ 15వేలు. సంప్ర॥ 9396971898
- బార్ & రెస్టారెంట్ నందు P/T, F/T పనిచేయుటకు వెయిటర్లు, క్యాషియర్లు కావలెను. రూం+భోజన వసతి కలదు. సంప్ర॥ 8573271161, 8143198968
- ప్రముఖ FMCG మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థకు అనుభవం కలిగిన సేల్స్‌పర్సన్స్, డ్రైవర్స్, ట్యాలీ వచ్చిన లేడీ అకౌంటెంట్ అర్జెంటుగా కావలెను. 9154842956
- గుంటూరు సిటీలో ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ కావలెను. గుంటూరు. 8096206457, 799577628
- గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు 8106719134 / 9346928964
- Wanted experience Tally Accountants & office boys for auditor office Guntur. 1 only residents of Guntur need apply contact: 9985268300, 8919254664
- వెబ్ పేజీ యాప్ నందు వర్క్ చేయుటకు డిజైన్ డెవలపర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, తెలుగు, ఇంగ్లీష్ టైపిస్టులు కావలెను. అర్హత: ఇంటర్, గుంటూరు సంప్ర॥ 7799888337
- గుంటూరు కొత్తపేటలోని హాస్పిటల్ నందు అనుభవం గల నర్సింగ్ స్టాఫ్(M/F) లేడీ రిసెప్షనిస్ట్. 10th పాస్ అయిన 30సం॥లోపు యువకులు కావలెను. 8332192213
- గుంటూరు కొత్తపేట శ్రీ హరీష్ మెడికల్ నందు పనిచేయుటకు యువతీ యువకులు, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 9618818882
- Wanted Nursing Staff Vocational Nursing, ANM, GNM with Registration only Should Apply. Hospital in Tenali, Sly: 7000/- to 10000/- 8897028588 / 7989005097
- గుంటూరు సిటీ చుట్టు ప్రక్కల పనిచేయుటకు 45 సం॥ రాల లోపు పురుష సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంట్‌గా కావలెను. అర్హత: 10th పాస్/ ఫెయిల్. 9177744226, 9059662297
- కంప్యూటర్స్ DCA, DTP, టాలీ, C, జావా, పైథాన్ & మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ, తెలుగు, సైన్స్ 10th, ఇంటర్‌కు ప్యాకల్టీస్ P/F రిసెప్షనిస్ట్ కావలెను. బ్రాడీపేట, గుంటూరు. 86390 24439
- గుంటూరు మరియు తెనాలి నందు గల ప్రముఖ కాలేజీ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 8885999177, 8885999144
- తెనాలిలోని క్రిను డిజిటల్స్ నందు తెలుగు టైపింగ్ & ఫొటోషాప్‌లో అనుభవం కలిగిన యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 9959592793, 9393649494
- తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్స్ కంపెనీలో అకౌంట్స్, టాలీ అనుభవంగల అకౌంటెంట్(M/F) & M.S ఆఫీస్, Excel టైపింగ్ అనుభవం గల సిస్టమ్ ఆపరేటర్(Male) కావలెను. 9490157852, 7815828957
- డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్, MPHW స్టాఫ్, వాచ్‌మెన్ కావలెను. అహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 9246427459
- గుంటూరు, లాలాపేట, ఫ్రూట్ మార్కెట్ వద్ద గల జ్యువలరీ షోరూమ్ నందు పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. వ:18–25సం॥ 7095946402, 7702472061
- శ్రీమంతుల ఇళ్ళలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. జీతం॥ 13k-18k భోజనము, రూము ఉచితం. HH హోమ్‌కేర్ సర్వీసెస్ 9154802910, 9154802911
- Boba Black Peral మిల్క్‌షేక్ షాపులో పనిచేయుటకు లేడీస్ కావలెను. శాలరీ 10K to 15K, A:21–35సం॥ బృందావన్ గార్డెన్స్, గుంటూరు 9392165395, 9849964858
- గుంటూరు, అరండల్‌పేట 4/1, స్వర్ణలోక్ కాంప్లెక్స్ 3వ అంతస్తులో 3500 చ॥అ॥ల బిల్డింగ్ ఆఫీసులకు, షోరూంలకు అద్దెకి ఇవ్వబడును. ఫోన్: 98481 14463
- ఉచితంగా కంప్యూటర్, ఇంగ్లీష్, & హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు 3నెలలు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించబడును. స్త్రీలకు మాత్రమే. Age: 18–30సం॥ సంప్ర॥ గుంటూరు, మహిళాప్రాంగణము 8500817656
- ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు లక్ష్మీపురం ఏరియా /గుంటూరులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. అ॥10th, వ॥45సం॥లోపు, ఎత్తు॥5.6, 12గం॥డ్యూటీ-12000 9059155452, 8195971584
- సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 10th లేదా ఇంటర్ 12గం॥ డ్యూటీ 38సం॥లోపు వయస్సు ఉండాలి మగవారు మాత్రమే. గుంటూరులో లక్ష్మీపురం, బ్రాడీపేట. 9885991250, 9652689259
- బాలాజీ గ్రూప్, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ. 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ 63010 53690, 92814 52843
- ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15–25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90306 12463.
- సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం. డ్యూటీ. 45 సం. లోపు వయసు ఉండాలి. మగవారు మాత్రమే. జీతం : 12,000/–. వివరాలకు సంప్రదించండి. సెల్ : 72880 04466.
- Wanted Accountant in a Reputed spices company. Qly: Any Degree with Tally ERP 9 Exp: 2 yrs. Guntur. Cell : 98481 05745. Mail. : Shanker.divyaspices@gmail.com
- చీరాల బస్టాండ్ లోపల షాప్‌లో పనిచేయుటకు లేడీ ఎంప్లాయిస్ కావలెను. 9 to 6PM జీతం 8 వేలు సంప్రదించండి 80086 05210
- టీం లీడర్స్, సేల్స్ ఆఫీసర్స్, డిగ్రీ P/F రియల్ ఎస్టేట్‌లో నూతన విధానం 100 గజాలు లక్ష EMI డిస్కౌంట్ (లక్కీ డ్రా) సంప్ర॥ 83284 51652
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. ఫోన్: 9160900024 / 9840400073.
- సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 20000/- వరకు ఇవ్వబడును. HYD. ఫోన్: 8019117633, 6302532832
- షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, వాచ్‌మెన్‌లు, భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391098931, 9246585901
- తెనాలి LadKart కంపెనీలో బిజినెస్ డెవలపర్స్, ఫీల్డ్ సూపర్‌వైజర్ & టీం కావలెను. ఫోన్: 9542663667
- అంజన్న హోంకేర్‌లో పెద్దవారికి సేవ చేయుటకు Exp. స్త్రీ/ పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 18,000/– నుండి 25,000/– వరకు ఇవ్వబడును. Hyd. ఫోన్: 9966568882, 9963489661
- VIPల ఇళ్ళ వద్దనే ఉండి పెద్దవారికి, వృద్ధులను చూసుకొనుటకు క్వాలిఫైడ్ నర్సులు, కేర్ టేకర్స్ (M/F), ఆయాలు విజయవాడ కావలెను. మంచి జీతం + వసతి + భోజనం. 91608 35559, 98850 25559
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుటవారికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520,89197 39694.
- ప్రముఖ స్కూల్‌లో వర్క్ చేయుటకు డేటా ఎంట్రీ & కంప్యూటర్ ఫ్యాకల్టీ ఎంప్లాయిస్ కావలెను. జీతం: 18,000, విద్యార్హత: ఇంటర్ /డిగ్రీ. సెల్: 63013 32360
- Bright Kids School నందు అనుభవం, ఆంగ్ల భాషలో పట్టు గల టీచర్స్ కావలెను (నర్సరీ -10క్లాస్) M.S.M Vocational Jr.College PROలు కావలెను (MLT, MPHW (P), Agri, Vete) Courses అడ్మిషన్స్ జరుగుచున్నవి. 7386706839

ఈ పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి ఫ్యామిలీ
గుంటూరు
ఆదివారం ॥ 3-3-2024

వైరల్

మైనస్ 25 డిగ్రీల టెంపరేచర్‌లో... మాంగల్య తంతునానేనా!



సాధారణంగా ఎవరైనా పెళ్లిమండపం ఎంపిక చేసుకోవడానికి సౌకర్యాలు, అనుకూలతలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. అయితే అన్ని పెళ్లిళ్లూ ఒకేలా ఉండవు అని చెప్పడానికి ఈ పెళ్లి ఒక ఉదాహరణ. హిమాచల్‌ప్రదేశ్‌లోని స్పితి వ్యాలీలో మైనస్ 25 డిగ్రీల ఉష్ణోగ్రతలో గుజరాతీ జంట పెళ్లి చేసుకుంది. 'ఏ మ్యారేజ్ లైక్ దిస్ టూ! ఏ లవింగ్ కపుల్ ఫ్రమ్ గుజరాత్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్‌గా మారింది.

పెళ్లికి వచ్చిన అతిథుల సందడి కూడా వీడియోలో కనిపిస్తుంది. వరుని పక్కన కూర్చోబెట్టుకొని పూలతో అలంకరించిన ఎరుపు రంగు కారును వధువు నడపడంతో వీడియో ముగుస్తుంది.

అయితే ఈ వీడియోను చూసి ప్రశంసించిన వాళ్ల కంటే 'ఓవర్ యాక్టింగ్' అని వెక్కిరించిన వాళ్లే ఎక్కువ.

'మీ పెళ్లి సంబరం సరే, అక్కడ ఎంత చెత్త పేరుకు పోయి ఉంటుందో' అని ఒక యూజర్ స్పందించాడు.

అవమానించిన వాళ్లే అభినందిస్తున్నారు!



'నువ్వేమైనా కలెక్టర్‌వా? డాక్టర్‌వా? లేకపోతే ఏమైనా కంపెనీకి ఓనర్‌వా? ఆఫ్టరాల్... సెక్యూరిటీ గార్డ్‌వి. సెక్యూరిటీ గార్డు కూతురు విదేశాల్లో చదవగలదా?' అని ఆ గార్డు ముఖం మీదే కరుకుగా మాట్లాడారు చాలా మంది. బాధ పెట్టే కామెంట్స్ ఎన్ని చెవిన పడ్డా కూతురిని విదేశాల్లో చదివించాలనే లక్ష్యం విషయంలో ఆయన ఒక్క అడుగు కూడా వెనక్కి వేయలేదు. కట్ చేస్తే... యూకే లో ఒక యూనివర్శిటీ నుంచి సెక్యూరిటీ గార్డ్ కూతురు ధనుశ్రీ గైక్వాడ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ధనుశ్రీని ఎయిర్‌పోర్ట్‌లో డ్రాప్ చేయడం, ఆమె తన గ్రాడ్యుయేషన్ డిగ్రీని స్వీకరించడానికి వేదిక పైకి వెళ్లడం, గ్రాడ్యుయేషన్ క్యాప్, గౌన్ ధరించిన ధనుశ్రీ తండ్రిని ఆనందంగా ఆలింగనం చేసుకోవడంలాంటి దృశ్యాలు వీడియోలో కనిపిస్తాయి.

ఆయుష్మాన్ ఖురాన, ఈశా గుప్తాలాంటి బాలీవుడ్ సెలబ్రిటీలు కూడా ఈ వీడియోపై స్పందించారు.

'నువ్వు గార్డువి మాత్రమే. నీ కూతురిని విదేశాల్లో చదివించడం అసాధ్యం' అని తండ్రితో చెప్పిన ప్రతి ఒక్కరికీ వీడియోను షేర్ చేసింది ధనుశ్రీ గైక్వాడ్. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియోకు 20 మిలియన్‌లకు పైగా వ్యూస్ వచ్చాయి.

నీ సంబడం సంతకెళ్లి పోను



'గుర్రపు స్వారీ' అనే మాట మనకు కొత్తేమీ కాదు. అయితే 'దున్నపోతు స్వారీ' అనే మాట వింటే మాత్రం 'సారీ' అంటాం. 'బుల్ రైడర్ 007' కాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో హెల్మెట్ ధరించిన ఒక యువకుడు దున్నపోతుపై కూర్చొని రోడ్డుపై పరుగులు తీస్తుంటాడు. ఆన్‌లైన్ యూజర్‌ల తిట్లు, శాపనార్థాల సంగతి ఎలా ఉన్నా చాలా తక్కువ సమయంలోనే ఈ వీడియో వైరల్ అయింది. 8 మిలియన్‌లకు పైగా వ్యూస్‌ను దక్కించుకుంది

ఈ రైడర్‌తో సెల్ఫీలు దిగడానికి రోడ్డు పక్కన ఉన్న జనాలు పరుగెత్తుకు రావడం మరో వినోద విడ్డూరం.

'నో పెట్రోల్–నో సర్వీస్–నో లైసెన్స్' లాంటి కామెంట్స్‌తో పాటు 'ఇది జంతు హింస తప్ప మరొకటి కాదు' ... లాంటి కామెంట్స్ కనిపించాయి.

చిపి చిపీ చాపా... డుబిడుబిడు



వైరల్ ట్రెండ్ క్రియేట్ కావడానికి కొలతలు, ప్రమాణాలు అంటూ ఏవీ ఉండవు. తాజా వీడియో ఇదే విషయాన్ని మళ్లీ గుర్తు తెస్తోంది. అర్థం తెలియని ఒక పదబంధం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది దృష్టిని ఆకర్షించి వైరల్ ట్రెండ్‌గా మారింది.

'చిపి చిపీ చాపా' 'డుబిడుబిడు' అనే పదబంధాలను లయాత్మకంగా పలుకుతూ, ఆకట్టుకునే డ్యాన్స్ స్టెప్స్ వేస్తున్న వీడియోలు ఇంటర్నెట్‌లో వెల్లువెత్తుతున్నాయి.

అసలు ఈ 'చిపి చిపీ చాపా' 'డుబిడుబిడు అనే వింత సౌండ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి అనే విషయానికి వస్తే... జనవరిలో విడుదలైన ఒక ఫిలిప్పినో పాటలోని సౌండ్స్ ఇవి. ట్రెండ్‌ను ఉన్నది ఉన్నట్లు ఫాలో కాకుండా వివిధ రూపాల్లో తమదైన సృజనాత్మకతను జోడిస్తున్నారు క్రియేటర్స్. పవర్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ నుంచి నవ్వు తెప్పించే లిప్ సింక్ వరకు... వారి సృజనాత్మకతకు హద్దులు లేవు. టిక్‌టాక్‌లో పుట్టిన ఈ ట్రెండ్ ఇన్‌స్టాగ్రామ్‌లోకి ప్రవేశించి ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో విస్తరించింది.

రణ్‌వీర్ దశావతార్





తమ అభిమాన హీరో బొమ్మ గీసి ముచ్చటపడే అభిమానులు మనకు కొత్తేమీ కాదు. అయితే బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ అభిమాని పామిల్ కత్రి వినూత్న శైలితో తన అభిమానాన్ని చాటుకున్నాడు. రకరకాల స్కెచ్‌లు ఉన్న పరికరంతో కాన్వాస్‌పై ఒకే సమయంలో వివిధ సినిమాలలోని రణ్‌వీర్ క్యారెక్టర్లను గీసి నెటిజనులను ఆశ్చర్యచకితుల్ని చేశాడు. 'మేడ్ 10 స్కెచెస్ ఆఫ్ రణ్‌వీర్‌సింగ్ ఎట్ ఏ సేమ్ టైమ్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియో ఎనిమిది మిలియన్‌లకు పైగా వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఈ వీడియో చూసి ముచ్చటపడిన రణ్‌వీర్‌సింగ్ పామిల్‌ను ప్రశంసిస్తూ కామెంట్ పెట్టడం మరో విశేషం. ఇక టాలెంటెడ్ ఆర్టిస్ట్ పామిల్ కత్రి విషయానికి వస్తే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన కత్రికి ఇన్‌స్టాగ్రామ్‌లో వందలాదిమంది ఫాలోవర్స్ ఉన్నారు.

ఫ్యామిలీ వ్యాన్ లైఫ్

ఒక ఎస్‌యువి ఉంటే భ్రమణకాంక్ష ఉన్న జీవిత భాగస్వామి దొరికితే ఆ వెహికల్‌నే ఇల్లుగా మార్చుకుని దేశంలోని అందమైన ప్రకృతిని చూస్తూ గడిపేయవచ్చా?

చిక్కి, కపిల్ అనే దంపతులు తమ ఇద్దరు పిల్లలతో ప్రయాణాలకు తగ్గట్టుగా మార్చుకున్న వాహనంలో ఇలాగే తిరుగుతున్నారు. వైరల్ అయిన వారి 'ఫ్యామిలీ వ్యాన్ లైఫ్' గురించి...

తిరిగే వాళ్లు ఎలాగైనా తిరుగుతారు. కాని కొందరు స్పెషల్. సొంతగా క్రెటా, మహీంద్రా 400, ట్రైబర్... లాంటి పెద్ద బండి ఉంటే దానిని కస్టమైజ్డ్ ఇంటీరియర్స్‌తో క్యాంపర్ వ్యాన్‌గా మార్చుకుని కుటుంబం మొత్తం తిరిగే బృందాలు ఇప్పుడు ఇండియాలో పెరిగాయి. క్యాంపర్ వ్యాన్ ఉంటే రిజర్వేషన్లు అక్కర్లేదు. హోటల్ రూమ్‌లు అవసరం లేదు. సమయానికి చేరుకోకపోతే ఫ్లయిట్ మిస్ అవుతామన్న ఆందోళనా లేదు. బండే బస. బండే ప్రయాణ సాధనం.



చిక్కి, కపిల్ అనే దంపతులు తమ ఇద్దరు పిల్లలతో సొంత ఫ్యామిలీ వ్యాన్‌లో దేశమంతా తిరుగుతూ, 'ఘుమ్మక్కడ్ బగ్స్' పేరుతో యూట్యూబ్ చానల్‌లో వీడియోలు పోస్ట్ చేస్తూ పాపులర్ అయ్యారు. వీరికి ఐదు లక్షల మంది ఫాలోయర్స్ ఉన్నారు. మహీంద్రా 500 వాహనం డిక్కీని వీరు పూర్తి స్థాయి కిచెన్‌గా తయారు చేయించుకున్నారు. లోపలి సీట్లను బెడ్స్‌గా మార్చుకునేలా ఆల్టర్ చేయించారు. ఇవి కాకుండా హాల్ట్ చేసిన చోట బండి మీద టాప్ టెంట్ వేసుకుంటారు. బండికి ఆనుకుని చేంజింగ్ రూమ్ పాలిథిన్ కవర్స్‌తో ఏర్పాటు చేసుకుంటారు. దూరంగా గుంత తవ్వి చుట్టూ పాలిథిన్ కవర్స్‌తో లావెటరీ ఏర్పాటు చేసుకుంటారు. బండిలోనే గ్యాస్, వంట దినుసులు, కూరగాయలు అన్నీ పెట్టుకునే వీలుంటుంది. కపిల్ బండి నడిపితే ఆగిన చోటల్లా చకచకా వంట ముగిస్తుంది చిక్కి. బయటి తిండి వల్ల ఆరోగ్యం పాడవడం ఒక్కటే కాదు.. సమయానికి తిండి దొరక్కపోతే ఇబ్బంది కనుక ఈ ఏర్పాటు. అందుకే వీరు దిగులూ చింతా లేకుండా తిరుగుతూ ఉంటారు. వీరి పాపులారిటీ చూసి మరికొన్ని కుటుంబాలు తమ క్యాంపర్ వ్యాన్‌లతో వీరిని కలుస్తుంటాయి. అందరూ కలిసి గ్రూప్ క్యాంపింగ్ చేసి సరదాగా వొండుకుంటూ, ప్రకృతిని చూస్తూ, అక్కడే నిద్రపోతూ హాయిగా గడిపేస్తుంటారు.

జీవితం అంటే అందమైన ప్రయాణం. చిక్కి, కపిల్ వీడియోల మీద ఆదాయం గడించడమే కాదు... గ్రూప్ క్యాంపింగ్ నిర్వహిస్తూ అలా కూడా డబ్బు గడిస్తున్నారు. టెన్ టు ఫైవ్ ఆఫీసుకు వెళుతూ సంపాదించేవారు ఎక్కువ మంది ఐతే ఇలా రోజుకో కొత్త ప్రాంతంలో గడుపుతూ సంపాదించడం భిన్నమే కదా.

హెల్త్

మహిళలూ... ఆరోగ్యం జాగ్రత్త!



థైరాయిడ్, మూత్రసంబంధమైన ఇన్ఫెక్షన్స్ లాంటి సమస్యలు మహిళల్లోనే ఎక్కువ. ఇక గుండె జబ్బులు, అవి వ్యక్తమయ్యే తీరు, చికిత్స వంటి అంశాలు మహిళల్లో విభిన్నంగా ఉంటాయి. దీనికితోడు మెనోపాజ్ సంబంధిత సమస్యలూ, సర్వైకల్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్‌లు వంటివి ఎలాగూ పొంచే ఉంటాయి. ఈ నెల 8వ తేదీ 'ఉమెన్స్ డే' సందర్భంగా... గుండెజబ్బులు మొదలుకొని, మహిళల్లోనే ఎక్కువగా కనిపించే కొన్ని ఆరోగ్య సమస్యలపై అవగాహన కోసం...

గుండెజబ్బులు...



ఈస్ట్రోజెన్ హార్మోన్ కారణంగా మహిళల్లో గుండె జబ్బులు, గుండెపోటు లక్షణాలు కాస్తంత వేరుగా ఉంటాయి. అందుకే తగిన జాగ్రత్తలు తీసుకుంటే మహిళల గుండెజబ్బుల్ని 80 శాతం వరకు నివారించవచ్చు.

ఏం చేస్తుందీ ఈస్ట్రోజెన్...?

మహిళల్లో సక్రమ రుతుక్రమం కోసం ప్రతినెలా విడుదల అయ్యే ఈస్ట్రోజెన్ వారి గుండెకూ, రక్తనాళాలకూ చాలావరకు ఒక సహజ రక్షణగా నిలుస్తుంది. అందుకే మెనోపాజ్‌కు చేరిన వారితో పోలిస్తే... మహిళలకు పీరియడ్స్ వస్తున్న టైమ్‌లో గుండెజబ్బుల ముప్పు తక్కువ. అయితే ఈలోపు వారికి డయాబెటిస్ వచ్చినా లేదా ఏదైనా కారణాలవల్ల గర్భాశయాన్ని, అండాశయాన్ని తొలగించినా... ఆ ముప్పు పెరుగుతుంది.

అలాగే రుతుక్రమం ఆగిన తర్వాత రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ వంటి కొవ్వు పదార్థాల పెరుగుదల, మంచి కొలెస్ట్రాల్ మోతాదులు తగ్గడంతోపాటు రక్తపోటు (హైబీపీ) పెరగడానికి అవకాశాలు ఎక్కువ. ఈ అంశాలు గుండెజబ్బులకు దారితీయవచ్చు. అందుకే రుతుక్రమం ఆగిన మహిళలు తరచూ గుండెజబ్బుల విషయంలో పరీక్షలు చేయించుకుంటూ జాగ్రత్త పడాలి.

మహిళల్లో గుండెపోటు లక్షణాలు ఏ విధంగా భిన్నం..?

మామూలుగా గుండెపోటులో గుండెపై ఒత్తినట్లుగా విపరీతమైన నొప్పి వచ్చి అది మెడ / భుజం / ఎడమ వీపు వైపునకు పాకుతున్నట్లుగా వెళ్లడం మామూలు లక్షణం. కొందరిలో చెమటలు పడుతూ, ఊపిరి తీసుకోవడం కష్టం అవుతుంది. అయితే 50 శాతం మందిలో ఈ లక్షణాలు కాస్త వేరుగా ఉండే అవకాశం ఉంది. ఆ లక్షణాలేమిటంటే... తీవ్రమైన అలసట, నీరసం, నిస్సత్తువ, ఊపిరి అందకపోవడం, అజీర్ణం, పొట్ట పైభాగంలో ఇబ్బంది, దవడలో నొప్పి, గొంతులో నొప్పి, భుజంలో నొప్పి వంటివి.

ఈ జాగ్రత్తలతో నివారణ తేలికే...

- రోజూ కనీసం 30 నిమిషాల చొప్పున వారంలో కనీసం 5 రోజుల పాటు నడక లేదా స్లో జాగింగ్.
- ఆహారంలో తాజా ఆకుకూరలు, తాజా పండ్లు ఎక్కువగానూ, నూనె చాలా పరిమితంగా తీసుకోవాలి.
- ఉప్పు కూడా పరిమితంగా తీసుకోవాలి.

యూరినరీ సమస్యలు

మెనోపాజ్ తర్వాత మూత్రంలో ఇన్ఫెక్షన్స్ చాలా సాధారణంగా కనిపించే సమస్యే. నెలసరి ఆగిపోయిన తర్వాత వచ్చే హార్మోన్ల లోపమే దీనికి కారణం. ఈస్ట్రోజెన్ హార్మోన్ లోపం వల్ల మూత్రనాళంలోని ఇంటర్నల్ లైనింగ్‌పొర సన్నబడే అవకాశం ఉంది. ఫలితంగా బ్యాక్టీరియా పేరుకుపోయి, ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది.

ఇవీ మహిళల్లో కనిపించే సాధారణ యూరినరీ ఇన్ఫెక్షన్స్...

మొదటిసారి వచ్చే ఇన్ఫెక్షన్స్ కోసం ప్రత్యేకమైన పరీక్షలేమీ అవసరం లేదు. కానీ మళ్లీ మళ్లీ వస్తుంటే మాత్రం అది ఏ కారణం వల్ల అన్నది తెలుసుకుని, ఆ మేరకు చికిత్స జరగాలి. మొదటిసారి అయితే సాధారణ యాంటీబయాటిక్స్ ఇస్తారుగానీ... మాటిమాటికీ ఇన్ఫెక్షన్లు వస్తుంటే, దానికి తగిన కారణాన్ని కనుగొని, చికిత్స అందించాల్సి ఉంటుంది.

క్యాన్సర్స్...



సర్వైకల్ క్యాన్సర్:... సర్వైకల్ క్యాన్సర్‌ను చాలా ముందుగానే గుర్తించవచ్చు. క్యాన్సర్ వచ్చే ముందు ఉండే లక్షణాలతో దీన్ని పసిగట్టవచ్చు. దాంతో నివారణకూ అవకాశాలు ఎక్కువే. పాప్‌స్మియర్ పరీక్షతో దీన్ని కనుగొనవచ్చు.

వ్యాక్సిన్.. సర్వైకల్ క్యాన్సర్ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వస్తుంది. వ్యాక్సిన్ కూడా రూపొందింది. ఇది సర్వైకల్ క్యాన్సర్‌ను దాదాపుగా నివారిస్తుంది.

రొమ్ము క్యాన్సర్.. రక్తసంబంధీకులలో ఈ వ్యాధి వచ్చిన వారు ఉనప్పుడు లేదా తొలిగర్భం ముప్పయి ఏళ్లు దాటాక వచ్చినవారూ, ఐదేళ్లకు పైబడి హార్మోనల్ చికిత్స తీసుకుంటున్నవారిలో రొమ్ముక్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువని తేలింది. ఇలాంటివాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా మూడు పరీక్షలు చేయించుకోవాలి.

- మొదటిది ఎవరికి వారే చేసుకునే రొమ్ము పరీక్ష. ప్రతి మహిళా తమ రుతుక్రమం ముగిసిన వారంరోజుల తర్వాత ఎడమ రొమ్మును కుడి చేత్తో, కుడి రొమ్మును ఎడమ చేత్తో తాకుతూ పరీక్ష చేసుకోవాలి. ఏ చిన్న మార్పు గమనించినా వెంటనే డాక్టర్‌ను కలవాలి. రెండోది మామోగ్రఫీ. డాక్టర్ల సూచన మేరకు తరచూ చేయిస్తుండాలి. ఇక మూడోది బీఆర్‌సీఏ1, బీఆర్‌సీఏ2 అనే జన్యు పరీక్షలు. వాటి సాయంతో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను తెలుసుకోవచ్చు. ఓ చిన్న రక్తపరీక్ష ద్వారా దీన్ని కనుక్కోవడం చాలా సులభం.

మెనోపాజ్ విషయంలో జాగ్రత్తలు...

సాధారణంగా అమ్మాయి పదమూడు, పద్నాలుగేళ్ల వయసు రాగానే పీరియడ్స్ సైకిల్ మొదలై, 45 నుంచి 55 ఏళ్ల మధ్యకాలంలో (సగటున 51 ఏళ్లకు) ఆగిపోతాయి. రుతుక్రమం ఆగిపోవడాన్నే ఇంగ్లిష్‌లో మెనోపాజ్ అంటారు.

మెనోపాజ్ ఇబ్బందుల్లో కొన్ని...



- ఒంట్లోంచి వేడి సెగలు, వేడి ఆవిర్లు వస్తున్నట్లు అనిపించడం.
- రాత్రిళ్లు విపరీతంగా చెమటలు పట్టడం.
- యోని పొడిబారడం
- హార్మోన్ల హెచ్చుతగ్గులతో కొందరిలో నిరాశ నిస్పృహలకు లోనుకావడంతో పాటు మరికొందరు ఉద్వేగపూరితంగా మారడం, మూడ్స్ త్వర త్వరగా మారిపోతుండటం...
- కొందరిలో కీళ్లనొప్పులు, కండరాల్లో నొప్పులు.

మెనోపాజ్ తర్వాత కనిపించే కొన్ని ఆరోగ్య సమస్యలు...

- మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజెన్ హార్మోన్ తగ్గడంతో గుండెపోటు ముప్పుతోపాటు ఎముకలు పెళుసుబారి బలహీనంగా మారడం
- కొందరిలో మూత్రసంబంధ సమస్యలు, బరువు పెరగడం వంటి సమస్యలు.

సమస్యను అధిగమించడం ఇలా

- క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఎత్తుకు తగినట్లుగా బరువును నియంత్రించుకోవాలి. యోగా, ధ్యానం వంటి వాటితో ఉద్వేగాల్లో తీవ్రతలను (మూడ్ స్వింగ్స్‌ను) నియంత్రించుకోవాలి. వేళకు నిద్రపోవాలి. క్యాల్షియమ్ పుష్కలంగా ఉండే పెరుగు, పాల వంటివి తీసుకోవాలి. సూర్యరశ్మికి తగినంత ఎక్స్‌పోజ్ కావడం వల్ల విటమిన్–డి సమకూరి ఎముకల పటుత్వం తగ్గకుండా ఉంటుంది.

మేని మెరుపు కోసం చర్మ సంరక్షణ ఇలా...



ముఖాన్ని శుభ్రం చేసుకోవడం కోసం... సరైన పీహెచ్‌తో ఉన్నదీ, మరీ ఎక్కువ తీవ్రత కూడినది కాకుండా... డర్మటాలజిస్ట్ సూచించిన జెంటిల్ ఫేస్ వాష్ లేదా సోప్–ఫ్రీ క్లెన్సింగ్ లోషన్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకుంటూ ఉండాలి.

- పాదాలు, మోచేతుల్లో పొడి చర్మం ఉన్నవారు చర్మానికి షియాబటర్, కోకోవా బటర్, ప్రొపిలీన్ గ్లైకాల్, గ్లిజరిన్, ఆలో బటర్ వంటి కాంబినేషన్స్‌తో ఉన్న మాయిశ్చరైజర్‌ను రాసుకోవాలి. ఇవి తగినంత తేమ ఉండేలా చూస్తాయి.
- మాయిశ్చరైజర్ రాసుకున్న తర్వాత 40 కంటే ఎక్కువ ఎస్‌పీఎఫ్ ఉన్న సన్‌స్క్రీన్‌ను చర్మానికి రాసుకోవాలి. ఇలా ప్రతి రెండు మూడు గంటలకు ఒకసారి సన్‌స్క్రీన్ రాయాలి.
- పిగ్మెంటేషన్ సమస్యలు ఉన్నవారు ప్రతిరోజూ రాత్రి కోజిక్ యాసిడ్, లికోరిక్, టెట్రాహైడ్రోకర్క్యుమిరన్, ఆర్బ్యుటిన్, విటమిన్–సి ఉన్న క్రీములు ప్రతి రోజూ రాత్రివేళ రాసుకోవాలి.
- మొటిమలు ఉన్నవారు క్రమం తప్పకుండా క్లిండామైసిన్ అండ్ ఎడాపలిన్ కాంబినేషన్ ఉన్న క్రీమును రాసుకోవాలి.
- ముఖం మీద నల్లమచ్చలు, ముడతలు వస్తున్న వారు ప్రతిరోజూ రాత్రివేళ విటమిన్–సి, రెటినాల్, హైలురానిక్ యాసిడ్ ఉన్న క్రీములు రాసుకోవాలి.
- జుట్టు రాలిపోతున్నవారు తమకు హార్మోనల్ సమతౌల్యత ఏదైనా ఉందేమోనని తెలుసుకోవాలి. పీసీఓడీ, ఒవేరియన్ సిస్ట్, ఫైబ్రాయిడ్స్ ఉన్నాయేమోనని పరీక్షలు చేసుకోవాలి. ఈ సమస్యలకు పీఆర్‌పీ మంచి పరిష్కారం.



డాక్టర్ భాను ప్రియ,
కన్సల్టెంట్ ఫిజీషియన్

థైరాయిడ్ సమస్యలు



పురుషులతో పోలిస్తే మహిళల్లో థైరాయిడ్ గ్రంథితో వచ్చే సమస్యలు కొంచెం ఎక్కువ. ఇవి ప్రధానంగా రెండు రకాలు. మొదటిది... థైరాయిడ్ గ్రంథి పనిచేయకపోవడం లేదా చాలా తక్కువగా పనిచేయడం వల్ల కలిగే హైపోథైరాయిడిజమ్. రెండోది హైపర్ థైరాయిడిజమ్.

హైపోథైరాయిడిజమ్.. తీవ్రమైన అలసట, డిప్రెషన్, బరువు పెరగడం, చర్మం పొడిగా మారడం, మలబద్ధకం, రుతుక్రమం సక్రమంగా రాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. యుక్తవయస్కుల్లో హైపోథైరాయిడిజమ్ వచ్చినప్పుడు సక్రమంగా చికిత్స అందించకపోతే రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి హృద్రోగాలకు దారితీయవచ్చు. ఒక్కోసారి మైక్సీడిమా కోమా అన్న కండిషన్‌కు దారితీసి ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశం ఉంది. గర్భిణుల విషయంలో థైరాక్సిన్ పాళ్లు తగ్గుతున్నాయేమో జాగ్రత్తగా గమనించాల్సి ఉంటుంది. ఆరోగ్యకరమైన బిడ్డ కోసం ఈ పరీక్షలు చాలా అవసరం.

హైపర్ థైరాయిడిజమ్.. రక్తంలో థైరాయిడ్ హార్మోన్‌లు (టీ3, టీ4) పెరగడం వల్ల వచ్చే సమస్యను హైపర్ థైరాయిడిజమ్ లేదా థైరోటాక్సికోసిస్ అంటారు.

హైపర్‌థైరాయిడిజమ్ లక్షణాలు...

- గుండెదడ,
- చేతులు వణకడం,
- బరువు తగ్గిపోవడం,
- నీరసం,
- విరేచనాలు,
- రుతుక్రమానికి సంబంధించిన సమస్యలు,
- థైరాయిడ్ గ్రంథి వాపు

చికిత్స: యాంటీ థైరాయిడ్ మందులు ఉపయోగిస్తారు. కొన్ని నెలల్లోనే ఈ సమస్య పూర్తిగా తగ్గినా... మళ్లీ థైరాయిడ్ హార్మోన్ స్రావాలు పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే ముందుగా యాంటీ థైరాయిడ్ మందుల ద్వారా హార్మోన్‌ని తగ్గించి, ఆ తర్వాత ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం రెండు పద్ధతులు అనుసరిస్తారు. మొదటి దానిలో రేడియో ఆక్టివ్ అయోడిన్ మందును ఎక్కువ మోతాదులో ఇవ్వడం ద్వారా థైరాయిడ్ గ్రంథిలో హార్మోన్ తయారు చేసే కణాలను దెబ్బ తీస్తారు. ఆపరేషన్ ద్వారా థైరాయిడ్ గ్రంథిని తొలగించడం రెండో పద్ధతి అయితే థైరాక్సిన్ మాత్రలు జీవితాంతం వాడాల్సి ఉంటుంది.